క్లుప్తంగా

బీజేపీతో ప్రజలకు ఒరిగిందేమీలేదు

స్టేషన్ మహబూబ్‌నగర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమీలేదని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గాడిద గుడ్డు పేరిట మంగళవారం స్థానిక మల్లికార్జున్ చౌరస్తాలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పెద్దదైన గాడిదగుడ్డు నమూనాను ఏర్పాటు చేసి కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గాడిద గుడ్డుపెట్టేది లేదు, బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు చేసిందేమీలేదని ఎద్దేవాచేశారు. జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయాలి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మే డేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సంఘం కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జిల్లావ్యాప్తంగా పతాకావిష్కరణలతో పాటు సభలు, సమావేశాలు, ర్యాలీలు విస్తృతంగా నిర్వహించారు. ముఖ్యంగా మే డే విశిష్టతను కార్మిక లోకానికి వివరించాలన్నారు. పదేళ్ల నరేంద్ర మోదీ పాలనలో కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారని సమ్మె హక్కులను కాలరాశారని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. జిల్లా కోశాధికారి చంద్రకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలన్న తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై అవగాహన



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 28వ వార్డు పరిధిలోని బండ్లగేరిలో మంగళవారం తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ ఆటోలకు వేరు చేసిన తడి, పొడి చెత్తను మాత్రమే అందజేయాలన్నారు. ఎక్కడబడితే అక్కడ వీధులలో ఆరుబయట ఎవరూ చెత్తను పడేయొద్దన్నారు. మున్సిపల్ సిబ్బంది మహేందర్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఆర్‌ఎంపీలు

పాలమూరు: జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆర్‌ఎంపీలకు అవసరం అయిన శిక్షణ ఇవ్వడం వల్ల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. శిక్షణను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి తాహేర్ పాష పాల్గొన్నారు.

కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి



మిడ్జిల్: బీజేపీ అభ్యర్థి డీకే అరుణ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే భరతసింహారెడ్డి సూచించారు మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జ్ జనార్దన్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, తిరుపతి, రవీందర్‌గౌడ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు. బోయిన్‌పల్లి మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి డీకే అరుణ సమక్షంలో పార్టీలో చేరారు.

గెలుపుతో వేగవంతంగా అభివృద్ధి

స్టేషన్ మహబూబ్‌నగర్: సీఎం రేవంత్‌రెడ్డి మన జిల్లా బిడ్డ అని, ఇక్కడ రెండు స్థానాల్లో ఎంపీల గెలుపుతో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతంగా అవుతుందని కాంగ్రెస్ నాయకుడు ఏపీ.మిథున్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్ పాల్గొన్నారు.

‘పది’లోనూ బాలికల హవా



వెన్నచేడ్ విద్యార్థి పల్లవిని అభినందిస్తున్న కలెక్టర్ రవినాయక్, ఇతర అధికారులు



లక్ష్మారెడ్డి



జయేందర్‌నాయక్



ప్రణయ్

సాక్షినెట్‌వర్క్/జడ్చర్ల టౌన్: పదోతరగతి ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చి మంచి ఫలితాలు రాబట్టారు. మొత్తం 846 మంది విద్యార్థులకు గాను 750 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో జడ్చర్ల జెడ్పీ హైస్కూల్‌కు విద్యార్థి 9.8తో టాపర్‌గా నిలిచింది. కాగా డీఈఓ రవీందర్, పాఠశాల ఉపాధ్యాయబృందాన్ని, విద్యార్థినిని అభినందించారు. కాగా ఇంటర్ మాదిరిగానే జిల్లా వ్యాప్తంగా పదిలోనూ బాలికలు సత్తచాటడం గమనార్హం.

100శాతం ఉత్తీర్ణత

మండలంలోని గొల్లపల్లి జెడ్పీహైస్కూల్, కేజీబీవీ, బాదేపల్లి జెడ్పీ హైస్కూల్ ఉర్దూమీడియం, జ్యోతిబాపులే బాలుర గురుకుల, చిట్టిబోయిన్‌పల్లి గురుకుల, పోచమ్మగడ్డ వద్ద ఉన్న బాలానగర్ గురుకుల పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆలూరులో 28మందికి 27మంది, కోడ్గల్‌లో 59 మందికి 57మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా ఇదే స్కూల్‌లో ఇందుప్రియ 9.7 గ్రేడ్ సాధించింది. జ్యోతిబాపులేలో లక్ష్మారెడ్డి, జయేందర్‌నాయక్, ప్రణయ్, హరీష్, ప్రకాష్, చిట్టిబోయిన్‌పల్లిలో తేజశ్రీ 10 గ్రేడ్ సాధించారు. అదేవిధంగా పోచమ్మగడ్డ వద్ద గురుకులలో శ్రీకాంత్ 9.8తో టాపర్‌గా నిలిచాడు. మైనార్టీ గురుకులంలో.. 68 మందికి 67మంది ఉత్తీర్ణత సాధించారు. బి. ఫాతిమా 10.0తో మండల టాపర్‌గా నిలిచింది. బాలుర గురుకుల పాఠశాలలో 43 మందికి 42మంది ఉత్తీర్ణత సాధించారు.

మిడ్జిల్‌లో 90.43 శాతం



మనీషా (9.5) కేజీబీవీ



రవళి (9.2) మిడ్జిల్



మహేష్ (9.2) మిడ్జిల్

మండలంలో మొత్తం 230 మంది విద్యార్థులకు 208 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ మంజులాదేవి తెలిపారు. ఉత్తీర్ణత శాతం 90.43గా నమోదైందన్నారు. కేజీబీవీలో 9.5 జీపీఏతో మనీషా టాపర్‌గా నిలిచింది. బోయిన్‌పల్లిలో 96శాతం, వస్పులలో 89శాతం, మిడ్జిల్‌లో 87శాతం ఉత్తీర్ణత నమోదైంది. 9.2 జీపీఏతో రవళి, మహేష్ టాపర్లుగా నిలిచారు. అయ్యవారిపల్లిలో 84శాతం ఉత్తీర్ణత నమోదైంది. సేయింట్ మేరిస్‌లో 10 జీపీఏతో అక్షయ, ఫాతిమా మండల టాపర్లుగా నిలిచారు.

బాలానగర్ పరిధిలో..



షన్ముఖప్రియ (9.7)

పెద్దరేవల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని షన్ముఖప్రియ 9.7 జీపీఏతో సత్తా చాటింది. అదేవిధంగా కేజీబీవీలో వై. అంజలి 9.3, బాలానగర్ ప్రభుత్వ బాలికల పాఠశాల లో చంద్రకళ 9.0 సాధించింది.

కోయిల్‌కొండలో..



నిఖిత (9.5



గౌరి (9.5)

మండలంలోని కస్తూర్బా లో నిఖిత 9.5, గౌరి 9.5, స్వప్న 9.2, నందిని 9.3, ప్రియాంక 9.3 సాధించారు. కాగా వందశాతం ఉత్తీర్ణ సాధించినట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. అదేవిధంగా శ్రీవీరభద్రలో అస్మత్‌బేగం, ఫాతిమా, శ్రీకాంత్, కరణ్‌లకు 9.5 వచ్చిందని కరస్పాడెంట్ సత్యనారాయణ తెలిపారు.

రాజాపూర్ కేజీబీవీలో వందశాతం

మండలంలోని కేజీబీవీలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే రాజాపూర్‌లో 81 శాతం, తిరుమలపూర్‌లో 84 శాతం, రంగారెడ్డిగూడలో 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా కేజీబీవీ విద్యార్థిని ఐశ్వర్య 9.3 మార్కులు, తిరుమలపూర్ పాఠశాలకు చెందిన సుస్మిత 9.3 మార్కులు సాధించారు.

హన్వాడలో పరిధిలో..

మండల పరిధిలో విద్యార్థినులే టాపర్లుగా నిలిచారు. మొత్తం 15పాఠశాలల నుంచి 473 మందికి 460 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఎంజేపీ, మునిమోక్షం, గొండ్యాల్, వేపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో వంద శాతం ఫలితాలు వచ్చాయి. ఎంజేపీ విద్యార్థిని ఐశ్వర్య 10 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అభినయశ్రీ 9.7 జీపీఏతో ద్వితీయస్థానంలో నిలిచింది.

అడ్డాకులలో 77.39 శాతం

అడ్డాకులలో 77.39%, మూసాపేట మండలంలో 74.5% ఉత్తీర్ణత నమోదైంది. అడ్డాకుల పరిధిలోని 6 ప్రభుత్వ పాఠశాలల్లో 230 మందికి 178, మూసాపేట పరిధిలో 6 ఉన్నత పాఠశాలల్లో 248 మందికి 185 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ నాగయ్య తెలిపారు. కాగా శాఖాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి వరలక్ష్మి 9.0, మూసాపేట కేజీబీవీ విద్యార్థి గాయత్రికి 9.5, మూసాపేట ఉన్నత పాఠశాల విద్యార్థి అభిలాష్ 9.3, నిజాలాపూర్ విద్యార్థులు కీర్తన, సంధ్యలకు 9.0 జీపీఏ చొప్పున సాధించారు.

భూత్పూర్‌లో 78 శాతం



అక్షిత (9.8)



మహాలక్ష్మి (9.8)



రేవతి (9.8)



ఉస్రతహేర్

మండల పరిధిలో జ్యోతి బా పులేలో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆర్. అక్షిత, శ్రీ మహాలక్ష్మి, రేవతి 9.8 చొప్పున పాయింట్లు సాధించారు. ప్రత్యేక అధికారి, ప్రిన్సిపాల్ బస్వరాజ్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు. కేజీబీవీలో 93 శాతం, కర్వెనలో 76 శాతం, తాటిపర్తిలో 75 శాతం, పోతులమడుగులో 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 11 ఉన్నత పాఠశాలల్లో 477 మందికి 372 మంది ఉత్తీర్ణత సాధించగా.. 78 శాతంగా నమోదైనట్లు ఎంఈఓ నాగయ్య తెలిపారు.

నాలుగు పాఠశాలల్లో వందశాతం

చిన్నచింతకుంట మండలంలో మొత్తం 407 మంది పరీక్షలు రాయగా.. 378 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 92.87 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా కే వచ్చింది. కేజీబీవీ, జ్యోతి బా పులే, విక్టరి, గౌతమి పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో సోపియా, మల్లేష్, చందు యాదవ్, భువనేష్‌లు 10 జీపీఏ సాధించారు. ఉస్రతహేర్, జి.అఖిల 9.5 పాయింట్లు సాధించారు.

గండేడ్‌లో 90.3 శాతం



లలిత (9.8)



పి.వైష్ణవి (9.7)



ఎండి.ఆసిఫ్ (9.7)

ఫలితాల్లో వెన్నాచేడ్ మాడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. మొత్తం 485 మందికి విద్యార్థులు 456 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా అన్ని పాఠశాలల్లో కలిపి 90.3 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండల కేంద్రంలోని బాలికల పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 8.8తో మహేక్‌బేగం టాపర్‌గా నిలిచింది. వెన్నాచేడ్ మాడల్ స్కూల్‌లో 93 మందికి 92 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం. పల్లవి 10.0, జి. లలిత 9.8, పి. వైష్ణవి 9.7, ఎండి ఆసీఫ్ 9.7, జీ. మీనాక్షి 9.5, శ్యాయన్‌పాష 9.5, ఏ.ప్రశాంతి 9.3 సాధించారు. వెన్నాచేడ్ బాలుర పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా ఎల్. అనూష 9.7, చిన్నవార్వాల్‌లో వి. హర్షవర్ధన్‌గౌడ్ 9.8, కొండారెడ్డిపల్లిలో శివకుమార్, మహేశ్వరీ 8.7 చొప్పున, బల్సూర్‌గొండలో సాలేటి అనిత 9.3, గండేడ్ బాలుర పాఠశాలలో శీలం గణేష్ 9.0, సల్కర్‌పేట్‌లో కుర్వ మణికంఠకు 8.7, వెన్నాచేడ్ బా లికల పాఠశాలలో ప్రమీల 8.5 సాధించారు.

మహమ్మదాబాద్ పరిధిలో 72 శాతం

మండలంలో 72శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. నంచర్ల గురుకులలో 100శాతంగా నమోదైంది. శ్రీవాణి 9.7, నందిని, పూజ 9.5 చొప్పున సాధించారు. మహమ్మదాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో 71శాతం ఉత్తీర్ణత నమోదు కాగా కొంకరి గణేష్ 9.2 సాధించాడు. బాలికల ఉన్నత పాఠశాలలో జీ సింధు 9.2 సాధించింది. ఇక్కడ 73శాతం ఉత్తీర్ణత నమోదైంది. నంచర్ల ఉన్నత పాఠశాలలో చందు, పవన్ రాథోడ్‌లు 9.2 చొప్పున సాధించారు. ఇక్కడ 83శాతం ఉత్తీర్ణత నమోదైంది. అదేవిధంగా జూలపల్లి ఉన్నత పాఠశాలలో సంతోష్ 7.8, కస్తూర్బాలో గంగోత్రి 8.7 మార్కులు సాధించింది.

దేవరకద్రలో..



నవ్యమాధవి (9.5)

బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన నవ్య మాధవి 9.5, కేజీబీవీకి చెందిన అక్షయ 9.5 సాధించారు. గూరకొండ గాదం శివరామరాజు 9.0, దేవరకద్ర బాలురలో రాజ్‌కుమార్ 8.8, డోకూర్‌లో మణికంఠ 8.8 సాధించారు. గోపన్‌పల్లి జెడ్పీలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేజీబీవీలో 95 శాతం, మండల కేంద్రంలోని బాలికల, బాలుర పాఠశాలల్లో 89 శాతంగా ఫలితాలు నమోదయ్యాయి. అదేవిధంగా కోయిల్‌సాగర్ 80 శాతం, గూరకొండ 77 శాతం, దేవరకద్ర ఉర్దు మీడియం 80 శాతం, బస్వాయపల్లి 83 శాతం, లక్ష్మీపల్లి 94 శాతం, డోకూర్ 90 శాతంగా నమోదైంది. కాగా దేవరకద్ర మండలంలోని 7 ప్రైవేట్ పాఠశాలలకు గాను 6 పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. శిశు మందిర్‌కు చెందిన లావణ్య, తపోవన్‌కు చెందిన సంధ్య 9.8 శాతం సాధించారు. కాకతీయకు చెందిన తేజ, సిద్ధార్థ 9.7, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌కు చెందిన హర్షిని, శ్రీనాథ్‌లు 9.7, సీవీ రామన్ విద్యార్థులు అపూర్వ, చరణ్యలు 9.5, వెంకటసాయికి చెందిన నందిని, కార్తిక్‌లు 9.3, విద్యాజ్యోతి లావణ్య 9.0తో నిలిచారు.

గత ఏడాది నిల్.. తాజాగా ఫుల్



రాణి (9.5)

నవాబుపేట పరిధిలో గత ఏడాదికి భిన్నంగా చాలా పాఠశాలల్లో మంచి ఉత్తీర్ణత నమోదైంది. పోమాల్ గత ఏడాది సున్న రిజల్ట్‌తో ఉండగా ఈసారి వందశాతం ఫలితాలు సాధించారు. అలాగే కొల్లూర్‌లో గత ఏడాది ఒక్కరే ఉత్తీర్ణత సాధించి నిరాశ పరచగా.. ఈసారి వందశాతం ఫలితాలు రావడం విశేషం. అదేవిధంగా నవాబుపేట పాఠశాలలో 97 శాతం, కేజీబీవీలో 99 శాతం, కూచూర్‌లో 93 శాతం, చౌడూర్‌లో 92, లింగంపల్లిలో 84 శాతం, కారుకొండలో 89 శాతం, ఇప్పటూర్‌లో 87 శాతం ఫలితాలు వచ్చాయి. మొత్తంగా 94 శాతం ఉత్తీర్ణత నమోదైంది. నవాబుపేట జెడ్పీ విద్యార్థులు వడ్డె రాణి, శ్రీవల్లి, యమున 9.5 చొప్పున సాధించారు. సూర్యతేజ విద్యార్థిని స్వేతా మాధురి 9.7తో మండల టాపర్‌గా నిలిచింది.

ఆత్మరక్షణకు కరాటే అవసరం



విద్యార్థులతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్: జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్‌బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో పలువురు సత్తాచాటారు. కాగా విద్యార్థులకు మంగళవారం వాడ్యాల్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బెల్ట్‌లను ప్రదానం చేశారు. ప్రతి ఒక్కరికి ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, కరాటే మాస్టర్ గౌస్ నాయకులు జహీర్, విజయ్‌కుమార్, లక్ష్మణ్, అంజిరెడ్డి, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏఆర్‌ఓ ముకుందరెడ్డి

దేవరకద్ర: లోక్‌సభ ఎన్నికల్లో అధికారులు తమ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని ఏఆర్‌ఓ ముకుందరెడ్డి కోరారు. మంగళవారం మండలంలో రూట్ ఆఫీసర్లతో సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలను నిరంతరం పర్యవేక్షించాలని, మాడల్ పోలింగ్ స్టేషన్‌లను అందంగా ముస్తాబు చేయించాలని కోరారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన విధులకు సంబంధించి బిల్లులు ఇప్పటి వరకు చెల్లించలేదని అధికారులు సమావేశంలో తెలిపారు. అన్ని జిల్లాల్లో ఇప్పటికే చెల్లించగా మన జిల్లాలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అడిగారు. స్పందించిన ఏఆర్‌ఓ కలెక్టర్‌తో మాట్లాడి బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ద్రోహం చేయడం దొరతనం అనుకున్నారు



మాట్లాతున్న ఎమ్మెలే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: ద్రోహం చేయడం దొరతనం అనుకున్నారని కానీ, తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వారని, అందుకే బీఆర్‌ఎస్ వారిని బండకేసి కొట్టారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీనివాస్‌యాదవ్, ధర్మాపూర్ ఎంపీటీసీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, తులసీరాంనాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్, ధర్మాపూర్, పోతన్‌పల్లి నాయకులు చేరిన సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: పిల్లల భవిష్యత్ కోసం కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొర్రితాండ, సల్లోనిపల్లి, యారోనిపల్లి, తదితర గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే మంచి భవిష్యత్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: మన బతుకులు బాగు పడాలన్నా.. మంచి భవిష్యత్ కావాలన్నా.. చల్లా వంశీచంద్‌రెడ్డికి ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. మంగళవారం గూరకొండ, గోప్లాపూర్ గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పాలమూర్ రంగారెడ్డి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల గురించి పట్టించుకోని బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. వారిని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంజల్‌రెడ్డి, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

సాక్షినెట్‌వర్క్: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం ప్రారంభించింది. మిడ్జిల్ పరిధిలో మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, నాయకులు సాయిలు. మల్లికార్జున్‌రెడ్డి, గౌస్, రవి, సత్యం, శ్రీధర్, కృష్ణ, రవికిరణ్ తదితరులు ప్రచారం చేశారు.

మహమ్మదాబాద్ పరిధిలో అధ్యక్షుడు కేఎం నారాయణ, కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, రాంలాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు ముకుందం తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట పరిధిలో పీసీసీ నాయకుడు జహీర్, డీసీసీ నాయకుడు దుశ్యంత్‌రెడ్డి, బంగ్లరవి, మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

స్టేషన్ మహబూబ్‌నగర్: పాలమూరు యూనివర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందజేశారు. అధ్యక్షుడిగా ఎస్.సురేంద్ర, ఉపాధ్యక్షుడిగా వంశీకుమార్, ప్రధాన కార్యదర్శులుగా శ్రావణి, వెంకటేశ్, కార్యదర్శులుగా శివ, సౌందర్య, వి.రమేశ్, శోభారాణిలను నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ కార్యదర్శి ముకుందం రమేశ్, జిల్లా అధ్యక్షుడు అవేజ్ అహ్మద్, అసెంబ్లీ కార్యదర్శి మణిరత్నం, పట్టణ అధ్యక్షులు నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

జడ్చర్ల: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఎస్‌ఐ చంద్రమోహన్ కథనం మేరకు..రాజాపూర్ మండలం ఈద్గాన్‌పల్లికి చెందిన అనురాధ(40) భర్త శ్రీనివాసులుతో కలిసి ఈనెల 23న మహబూబ్‌నగర్‌కు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా.. కావేరమ్మపేట శివారులో జాతీయరహదారిపై ఓ వక్తిని తప్పించబోయి ప్రమాదానికి గురయ్యారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన అనురాధను చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. కాగా బంధువు కృష్ణకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అదుపుతప్పి లారీ బోల్తా



బాలానగర్: మండల కేంద్రంలోని ముఖ్యకూడలిలో మంగళవారం మహరాష్ట్ర నుంచి మహబూబ్ నగర్ వెళ్తున్న లారీ బారీకేడ్లను దాటుతూ అదుపుతప్పి పడిపోయింది. దీంతో లారీ డ్రైవర్ తలకు గాయాలయ్యాయి. క్లీనర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మంగళవారం తెల్లవారుజామున ఘటన చోటు చేసుకుంది. కాగా గంటల వ్యవధి దాటిన అధికారులు లారీని తొలగించే ప్రయత్నం చేయకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

రెయిన్‌బో విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు మన్నబింత్ మహ్మద్, సయ్యద్ మిస్బాఉద్దీన్, అమిత్ ప్రీతమ్, మెతుకు శైలజ, రోహిత్, సాయికాంత్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పల్లవి, ఫాతిమా ఖదీర్, నక్షత్ర, సాయిశ్రీరెడ్డి, నందిని, వైష్ణవిలు 10కి 10 జీపీఏలు సాధించారు. 9 మంది 9.8 జీపీఏ, ఐదుగురికి 9.7 జీపీఏ ర్యాంకులు వచ్చాయి. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మమత, నరేష్ తదితరులు అభినందించారు.

వందశాతం ఫలితాలు సాధించిన ‘గీతం’

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని గీతం పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సెస్సీ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 9.0 జీపీఏ 16 మంది, 8 కంటే ఎక్కువగా 26 మందికి వచ్చాయి. పీవీ తాన్య 9.7, వైశాలి 9.7, తన్మయిసత్య 9.7 జీపీఏలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

‘జ్ఞానభారతి’ ఉత్తమ ఫలితాలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని జ్ఞానభారతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ మేరకు పాఠశాలకు చెందిన విద్యార్థులు అందరూ పరీక్షలో ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ లక్ష్మణ్, ప్రిన్సిపల్ కిరణ్మయి పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించారు.

ముందంజలో ‘అక్షర’ స్కూల్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని అక్షర హైస్కూల్ విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాల్లో ముందంజలో నిలిచారు. పాఠశాల విద్యార్థులు భావన, జ్యోతిర్‌నాథ్, లాస్య, అబ్దుల్‌ఖదీర్ 10కి 10 జీపీఏ సాధించినట్లు కరస్పాండెంట్ రమా మొగులప్ప ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌ఎం గోపాల్‌రావు విద్యార్థులను అభినందించారు.

లుంబిని విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని లుంబిని విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభకనబర్చారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు అభినాష్, బింధూజ 9.8 జీపీఏలు, నిస్సీ, హన్సిక, వర్షిణి విశాల్ 9.7 జీపీఏ సాధించారు. ఈ మేరకు పాఠశాలకు చెందిన విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించారని డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

సత్తాచాటిన ‘లిటిల్ స్కాలర్స్’

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లాకేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు ఆరుగురు 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 9.7 జీపీఏ నుంచి 9 జీపీఏ వరకు వంద శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

ఎస్సెస్సీలో ‘అపెక్స్’ జోరు



10 జీపీఏ సాధించిన అపెక్స్ విద్యార్థులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని అపెక్స్ పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాల విద్యార్థులు తేజస్విని, సుమయ్య ముస్కాన్, యశస్విని, సహర్ష, నరహరి, లిజా మహీన్, సాయి చరన్, గణేష్‌నాయక్, రహమతుల్లాఖాన్, నవీన్‌కుమార్, మోక్షితా, మీనాక్షి, అఖిల్‌చారీలు 10 జీపీఏ సాధించారు. కాగా 9.8 జీపీఏ 8 మందికి, 9.5 జీపీఏ 5 మందికి వచ్చాయని.. మొత్తంగా 100శాతం ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ శివజ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.

రాజారామ్ మోహన్‌రాయ్ ఫౌండేషన్‌కు ‘తొలకరి మెరుపులు’

స్టేషన్ మహబూబ్‌నగర్: రాజా రామ్ మోహన్‌రాయ్ లైబ్రరీ ఫౌండేషన్‌కు జిల్లాకు చెందిన కవయిత్రి, తెలుగు పండిత్ జి.శాంతారెడ్డి పుస్తకం ఎంపికైంది. శాంతారెడ్డి రచించిన తొలకరి మెరుపులు కవితా సంపుటిని కొనుగోలు చేసేందుకు ఫౌండేషన్ నిర్ణయం తీసుకుందని పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాసాచారి తెలిపారు. ఇంతకుముందు శాంతారెడ్డి మొదటి కవితా సంపుటి మౌనం గీతంను కూడా లైబ్రరీ ఎంపిక చేసుకొని కొనుగోలు చేసింది.